సాక్షి పరిశీలన

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం. మీకు మంచి జరిగిందని భావిస్తేనే ఓటేయ్యండి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. తన సైన్యాన్ని బరిలోదించారు. నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు కావాలా? గెలిచిన తరువాత ప్రజలను పట్టించుకోని నాయకుడు కావాలా? అంటూ విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ ముందుకొచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా దాదాపు 100 సార్లు పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. మరోవైపు ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీజీఆర్ నాయుడు (గణబాబు) ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న గణబాబుపై ప్రజలకు ఏవిధంగానూ సాయపడకపోవడం, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకపోవడం, ముఖ్యంగా కరోనా సమయంలో సాయం చేయమని ఇంటికొచ్చి ప్రాథేయపడినా కనీసం గేట్లు కూడా తీయకపోవడం పేదల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మాకూ ఓ అవకాశం వస్తుంది..అప్పుడు ఓటుతోనే సమాధానం చెబుతామని చాలా మంది బాహాటంగానే చెబుతున్నారు. ప్రస్తుతం గణబాబు నిర్వహిస్తున్న ప్రచారంలో కూడా ఎక్కడికక్కడే ప్రజలు నిలదీస్తున్నారు. దీంతో ఒక్క అవకాశం కోసం అందరివాడు ఆనంద్‌కుమార్ ప్రజలను అభ్యర్థిస్తుండగా..మరోవైపు విజయం చేకూర్చాలని గణబాబు వేడుకుంటున్నాడు. – గోపాలపట్నం

ప్రజల చెంతన

- అందరివాడు ఆనంద్‌కుమార్
- పార్టీలకతీతంగా సేవలు
- 300 మందికి సొంత నిధులతో పింఛన్లు
- నియోజకవర్గ అభివృద్ధికి బాటలు



గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అదనపు భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని, చిత్రంలో మేయర్ హరివెంకటకుమారి, వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆదారి ఆనంద్ (ఫైల్)

వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ అతి తక్కువ సమయంలో ప్రజలతో మమేకమయ్యారు. 2022లో పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో 100 సార్లు పర్యటించారు. ప్రతీ గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు. వార్డుల వారీగా రహదారులు, కాలువలు అభివృద్ధి చేశారు. సాంకేతిక సమస్యల వల్ల పింఛను రాని వారికి ఆదారి తులసీరావు ట్రస్ట్ ద్వారా పింఛన్లు అందించారు. నియోజకవర్గంలో సుమారు 300 మందికి సొంత నిధులతో ప్రతీ నెల పింఛన్లు అందజేస్తున్నారు. అర్హత ఉన్న వారందరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా



ఎప్పటికప్పుడు సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరిగతగతిన పూర్తి చేసేందుకు కృషి చేశారు. నియోజకవర్గంలో టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు పండగ వాతావరణంలో నిర్వహించారు. సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేయించారు.

సొంత నిధులతో పెన్షన్లు

- ఆదారి ఆనంద్‌కుమార్ తన సొంత నిధులతో ఎన్నో పనులు చేశారు. ఉచిత వైద్య శిబిరాలు, స్వచ్ఛందంగా ఆలయాల నిర్మాణానికి విరాళాలు, పేదలకు ఇళ్ల నిర్మాణాలకు ఆర్థిక సాయం చేశారు. అర్హత ఉండి సాంకేతిక సమస్యలతో పింఛను రాని వారికి తన సొంత ప్రతినిధులతో సుమారు 300 మందికి రెండేళ్లుగా రూ.2500 నుంచి రూ.3000 వరకు అందజేస్తున్నారు.
- 61వ వార్డులో రూ.2లక్షలు, 62 వార్డులో రూ1.80 వేలు, 63వ వార్డులో రూ 2.25లక్షలు వార్డుల్లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి సాయం చేశారు.
- కంటి వైద్య శిబిరాలు 50 పైచిలుకు నిర్వహించారు. ఇందులో 5000 మందికిపైగా రోగులకు సేవలందించారు. 2000 మందికి కళ్లద్దాలు, 600 మందికి శస్త్ర చికిత్సలు చేయించారు. గుండె సంబంధిత వైద్యశిబిరాలు 20 వరకు నిర్వహించారు. అందులో 4000 మందికి వైద్య పరీక్షలు చేశారు. 20 మందికి గుండె శస్త్ర చికిత్సలు చేయించారు. చాలామందికి ఉచితంగా ఎంజియోగ్రామ్ పరీక్షలు, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించారు.
- ఆదారి ఆనంద్ కుమార్ 75 కంపెనీల సమన్వయంతో నిర్వహించిన జాబ్ మేళా ఓ రికార్డు క్రియేట్ చేసింది. 7000 మంది జాబ్ మేళాకు హాజరయ్యారు. 1200 మందికి ప్రముఖ సంస్థల్లో మంచి జీతంతో ఉద్యోగాలు లభించారు. జాబ్ మేళాలో చాలా మంది కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంవల్ల అర్హత కోల్పోయారి గుర్తించి వారి కోసం ఉచితంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తున్నారు. సుమారు 2000 వేల మంది ఆన్‌లైన్‌లో కోచింగ్ తీసుకుంటున్నారు.
- యువత క్రీడాల్లో రాణించాలి భావించి క్రికెట్ టోర్నీలు నిర్వహించారు. మొదటి మహుమతిగా రూ.2లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ 1.50 నగదు అందించారు.
- సీతారామరాజునగర్‌లో టీటీడీ నిర్మిస్తున్న వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆదారి ఆనంద్ కుమార్ సింహాచలం దేవస్థానం నుంచి అనుమతులు తీసుకొచ్చారు. అంతేకాకుండా ఆలయ నిర్మాణానికి రూ.20 లక్షల విరాళం అందించారు.

ఇదీ అభివృద్ధి..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ప్రతీ వార్డు అభివృద్ధికి నోచుకుంది. కమ్యూనిటీ హాళ్లు, రహదారులు, పార్కులు, ఆస్పత్రులు, ప్రధాన కాలువలు అభివృద్ధి చేశారు. గోపాలపట్నంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ 5.50 కోట్లతో నిర్మించారు. గత ప్రభుత్వంలో పునాదుల్లో వదిలేసిన కాపు కమ్యూనిటీ హాలును రూ2కోట్లతో నిర్మించారు. కొత్తపాలెంలో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని 1.70 కోట్లతో , పారిశ్రామిక ప్రాంతాల్లో రెండు ఆస్పత్రులు నిర్మించారు. నియోజకవర్గంలో సుమారు 641 అభివృద్ధి పనులకు గాను రూ.107.42 కోట్లు వెచ్చించారు. రూ 5.5కోట్లతో గోపాలపట్నం ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణం, రూ.1.70 కోట్లతో కొత్తపాలెంలో యల్లపువానిపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం, చెరో రూ.50లక్షలతో పారిశ్రామిక ప్రాంతంలో 58వ వార్డు, 40వ వార్డు, 63వ వార్డుల్లో మూడు పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మించారు. 92వ వార్డు పద్మనాభనగర్‌లో రూ 2కోట్లతో కాపు కల్యాణ మండపం నిర్మాణం జరుగుతోంది. 1.70 లక్షలతో హెచ్‌సీ వెంకటాపురం ఉన్నత పాఠశాల నాడు–నేడు పథకం ద్వారా అభివృద్ధి చేశారు. సుమారు రూ. 3 కోట్లతో ఎన్ఏడీ నుంచి గోపాలపట్నం బంక్ వరకు బీఆర్‌టీఎస్ రహదారి ఆధునికీకరణ పనులు జరిగాయి. అన్ని వార్డులు విశేషంగా అభివృద్ధి సాధించాయి. ప్రస్తుతం నియోజకవర్గమంతా అభివృద్ధితో కళకళలాడుతోంది.

ప్రజావంచన

ఐదేళ్లూ కనిపించని ఎమ్మెల్యే గణబాబు

- నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన గణబాబు
- కరోనా సమయంలో కనీస సాయం లేదు
- ఇంటి నుంచి బయటకు రాని వైనం
- ప్రచారంలో నిలదీస్తున్న ప్రజలు



పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే పీవీజీఆర్ నాయుడు (గణబాబు) ఈ ఐదేళ్లు ప్రజలకు దూరంగా ఉన్నారు. గెలిచిన నాటి నుంచి ప్రజల్లోకి రాలేదు. కరోనా వేవ్‌లో ఇంటి నుంచి కాలు బయటపెట్టలేదు. ఎన్నికలు రావడంతో ఓట్లు అభ్యర్థించేందుకు ఇంటింటికీ వెళుతున్నారు. అయితే చాలా చోట్ల ప్రజలనుంచి ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. మా సమస్యలను పట్టించుకోని మీరు ఇపుడు ఓట్లు అడిగేందుకు వస్తున్నారా అంటూ ఇటీవల 89వ వార్డు డీఏఆర్ నగర్‌లో నిర్వహించిన ప్రచారంలో పలువురు మహిళలు నిలదీశారు.



నూతనంగా నిర్మించిన గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అదనపు భవనం



నాడు–నేడులో భాగంగా అభివృద్ధి చెందిన హెచ్‌సీ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



89వ వార్డు కొత్తపాలెంలో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రం



58వ వార్డులో ములగాడలో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రం

క్లుప్తంగా

40వ వార్డులో వైఎస్సార్‌సీపీ ప్రచారం



40వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు

సింధియా : వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ప్రజలను కోరారు. ఆదివారం సాయంత్రం 40వ వార్డు పరిధిలోని ఏకేసీకాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీల్లో గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటువేయాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి విమల ప్రచారం



త్రినాథపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న సీపీఎం అభ్యర్థి విమల

సింధియా: ఏ పార్టీ వచ్చిన ఇప్పటి వరకు పేద వాడికి మాత్రం మేలు జరగలేదని, ఇప్పటికైన ప్రజలకు మంచి జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గ సీపీఎం కార్యదర్శి గుడాల రాంబాబు కోరారు. ఈ మేరకు ఆదివారం 62వ వార్డు పరిధి త్రినాథపురంలో ఇండియా కూటమి పశ్చిమ అభ్యర్థి అత్తిలి విమలకు మద్దతుగా గడప గడపకు వెళ్లి కంకికొడవలిపై గుర్తుపై ఓటు గెలిపించాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం ప్రధాన కూడలి వద్ద దుర్గా ఆటో స్టాండ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి ప్రారంభించారు. పలువురు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆదారి రమణబాబు, ఎం.అప్పారావు, కేబుల్ వాసు, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీను, బూస అప్పలరెడ్డి, సర్వసిద్ధి పైడిబాబు, దుర్గాదేవి ఆటోస్టాండ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి

వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్

కంచరపాలెం: సంక్షేమ సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం పరిధి తోటవీధి, దుర్గానదర్, చెవిటీరాముల వీధి, గొల్లకంచరపాలెం గవరకంచరపాలెం, రామ్మూర్తిపంతులుపేట ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు బాసటగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. పలువురు వ్యాపారులను ఆత్మీయంగా పలకరించారు. నియోజకవర్గంలో పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న గణబాబు ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు ఆదారి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి పల్లా ఎర్నికుమార్, , గవర కార్పొరేషన్ చైర్మన్ కొణతాల నర్సింగరావు, మహిళా నాయకురాలు సర్వసిద్ది సాయిలత, సర్వసిద్ది ఉమ పాల్గొన్నారు.



గొల్ల కంచరపాలెంలో హారతులు పడుతున్న ప్రజలు



దుర్గానగర్‌లో చిన్నారిని ముద్దాడుతున్న ఆదారి ఆనంద్‌కుమార్

మేనిఫెస్టో అద్భుతం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ అన్నారు. మేనిఫెస్టోపై ప్రజలకు పూర్తి నమ్మకం ఏర్పడిందన్నారు. చేసేవే చెప్పారని, సాధ్యంకానీ హామీలతో ప్రజలను మోసం చేయడం జగనన్న తెలియదని ఆదారి పేర్కొన్నారు.

వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే..

విశాఖ విద్య: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమపథకాలే శ్రీరామరక్షగా రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే వస్తుందని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 52వ వార్డు ఎన్ఏడీ ఏరియా, గౌరీనగర్‌లో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యేగా ఆదారి ఆనంద్ కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీలను గెలుపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రెండుసార్లు నియోజకవర్గంలో గెలిచిన టీడీపీ ఎమ్మెల్యే ఏనాడు ప్రజల గురించి ఆలోచన చేయలేదన్నారు. సేవాభావం గల ఆనంద్ కుమార్ ఇప్పటికే ఎంతో మందికి తన సొంత నిధులతో పింఛన్లు ఇస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా అయితే మరిన్నిమంచి పనులు చేస్తారన్నారు. కార్యక్రమంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని మారుతీ, జియ్యాని విజయ్, జీ. రామకృష్ణ, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ తదితరులు పాల్గొన్నారు.



గౌరీనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న శ్రీధర్, అల్లా కృష్ణ

ఆర్యవైశ్యుల ఐక్యత చాటుదాం

గోపాలపట్నం: ఆర్యవైశ్యుల ఐక్యతను చాటుదామని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆదివారం గోపాలపట్నం కుమారి కల్యాణ మడపంలో జిల్లా స్థాయి ఆర్యవైశ్యుల ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తగిన గుర్తింపునిచ్చారన్నారు. త్వరలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో ఆర్యవైశ్యుల సమస్యలు సంఘాల సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. సంఘ సభ్యులు ఆదారిని ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత ఆలయం నిర్మాణానికి సహకరించాలని సంఘ సభ్యులు ఆదారిని కోరారు. తనవంతు సాయపడతానని ఆదారి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణికుమారి, పలు ప్రాంతాల ఆర్యవైశ్య సంఘాల ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ పశ్చిమ అభ్యర్థి ఆదారి ఆనంద్‌ను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు

ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఆదారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: సమయం లేదు..ప్రతి కార్యకర్త, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు డోర్ టూ డోర్ వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమాన్ని ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని వైఎస్సార్‌సీపీ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ దిశానిర్దేశం చేశారు. నక్కవానిపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిగా పని చేయాలని ఆదారి విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మీని, పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదారి పేర్కొన్నారు. యలమంచలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి, ఎన్నికల పరిశీలికులు పేడాడ రమణికుమారి, పార్టీ నేత బెహరా భాస్కరరావు పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీల్లో మిగిలేవి కుర్చీలే

- ఎన్నికల అనంతరం టీడీపీ, జనసేన ఖాళీ
- వైఎస్సార్‌సీపీలో చేరిన వారిని ఆహ్వానించిన పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: ఎన్నికల అనంతరం టీడీపీ, జనసేన కార్యాలయాలకు తాళాలు వేసుకోవడం ఖాయమని, ఆ పార్టీల్లో కార్యకర్తలుండరని, కుర్చీలు మాత్రమే మిగులుతాయని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ అన్నారు. 59వ వార్డు పరిధి పలు ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆదారి ఆనంద్ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఇండ్రస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆదారి ఆనంద్‌కుమార్ అతిథి పాల్గొని మాట్లాడారు. రెండు నెలల వ్యవధిలో పారిశ్రామిక ప్రాంతం నుంచి టీడీపీ,జనసేన కార్యకర్తలు వందల సంఖ్యలో తమ పార్టీలో చేరటం ఆనందంగా ఉందన్నారు. యలమంచలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి, పార్టీ పశ్చిమ ఎన్నికల పరిశీలికులు పేడాడ రమణికుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు జగన్ అనే భరోసా ఉన్నంత కాలం వారికి ఎటువంటి ఆపద రాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నేత బెహరా భాస్కరరావు, పార్టీ వార్డు అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, ఉరుకూటి శారద, నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఆదారి ఆనంద్‌కుమార్, పిల్లా రమాకుమారి, పేడాడ రమణికుమారి

ఆనంద్‌ను ఆశీర్వదించండి

మల్కాపురం : అందరికీ అందుబాటులో ఉండే వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి విజ్ఞప్తి చేశారు. 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో ములగాడ హౌసింగ్‌కాలనీలో డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్లలో ఆదారి ఆనంద్‌కుమార్ వార్డుకు సుమారు రూ.20 కోట్ల మేర వివిధ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న గణబాబు ఇంటికే పరిమితమైతే.. ఆదారి ఆనంద్ నిత్యం ప్రజల మధ్యే ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇండ్రస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్, వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ, రాజు, సంపత్ పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న పిల్లా రమాకుమారి

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సింధియా : విశాఖ నేవల్‌పార్క్‌లోని బాల్‌వాడి స్కూల్‌లోని మూడేళ్ల నుంచి ఆరేళ్ల పిల్లల ఎదుగుదలలో లోపాలను గుర్తించడమే లక్ష్యంగా ఉచిత డెవలప్‌మెంటల్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. వైద్యులు సలహాలు, సూచనలు అందించారు. ఐఎన్‌హెచ్‌ఎస్ కల్యాణికి చెందిన ఐదుగురు వైద్యుల బృందం సుమారు 54 మంది పిల్లలను పరీక్షలు చేసి వారిలో ఎదుగుదల సరిగ్గా లేని ఆరుగురిని ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌కు రిఫర్ చేశారు.



బాల్‌వాడి స్కూల్‌లో ఉచిత డెవలప్‌మెంటల్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్యులు

బాధిత కుటుంబానికి పరామర్శ

గోపాలపట్నం: జీవీఎంసీ 91వ వార్డు గవర వీధి శరగడం నర్సింగరావు సతీమణి వెంకటలక్ష్మి మృతిపై పలువురు నాయకులు ఆదివారం పరామర్శించారు. శనివారం వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గరవీధికి చెందిన వెంకటలక్ష్మితో పాటు మరో ఇద్దరు మృతి చెందిన విషయం తెలిసిందే. పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్, టీడీపీ అభ్యర్థి గణబాబు పరామర్శించారు. నర్సింగరావును ఆదారి ఓదార్చారు. కార్యక్రమంలో చుక్క ప్రసాదరెడ్డి, నమ్మి శ్రీను, బొమ్మడి రమణ పాల్గొన్నారు.



వెంకటలక్ష్మి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదారి ఆనంద్ కుమార్

ప్రజలకు అండగా ఉంటా...

గోపాలపట్నం: పశ్చిమలో సేవ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను ఇక్కడ నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ అన్నారు. నిత్యం అందుబాటులో ఉండే తనను పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. జీవీఎంసీ 92వ వార్డు గణేష్‌నగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలపై ఆరా తీశారు. ఆదారి తులసీరావు వారసుడిగా పలు సేవా కార్యక్రమమాలు చేస్తూనే ఉన్నానన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదారి ఆనంద్ కుమార్